




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 45, పేజీలు - 08

శనివారం, జులై 19, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## కేంద్రం నుంచి సాయం అంటూ వాట్సాప్ సందేశం వస్తే జాగ్రత్త

### - సైబర్ నేరగాళ్ల మాయలో పడవద్దని సూచన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 46,715 సాయం పొందవచ్చని మీకు వాట్సాప్ సందేశం వచ్చిందా? అయితే జాగ్రత్త వహించండి! ఇటువంటి సందేశాలను సైబర్ నేరగాళ్లు పంపి మీ బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే అవకాశం ఉంది. ఇలాంటి సందేశం వచ్చి, వారు పంపిన లింక్‌పై క్లిక్ చేసి మీ వ్యక్తిగత వివరాలను షేర్ చేస్తే మీ ఖాతాలోని సొమ్ము ఖాళీ అవుతుంది. ప్రజలు ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుండటంతో ఆ తీవ్రతను తగ్గించేందుకు ప్రతి పౌరుడికీ

2లో..

## మహారాష్ట్ర వద్దు.. తెలంగాణ ముద్దు

### - మరోసారి తెరపైకి వచ్చిన 12 గ్రామాల సమస్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని 12 గ్రామాల సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. ముంబాయిలో జరిగిన ఒక సమావేశంలో 12 సరిహద్దు గ్రామాలు మావే అంటూ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లోను చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు మహారాష్ట్ర సీఎం వ్యాఖ్యలను కొన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణలోనే తమ గ్రామాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

2లో..

## కంటెంట్ క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్

### - హైప్ ను ప్రవేశపెట్టిన యూట్యూబ్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ భారత్ లో చిన్న స్థాయి కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' అనే కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా 500,000 కంటే తక్కువ సబ్‌స్క్రయిబర్లు ఉన్న ఛానెళ్లకు ఎక్కువ రీచ్ లభిస్తుంది. భారతదేశంలో 50 కోట్లకు పైగా యూట్యూబ్

2లో..

# కేసీఆర్ రాసి పెట్టుకో.. 2034 వరకు నేనే సీఎం

### - నాగర్ కర్నూలు సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి





**కొల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం జటప్రోల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తమ ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అయితే ఆయన ప్రసంగం ఎక్కువగా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయి విమర్శలతో కొనసాగింది. 'పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపితే, ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమీ లేదు' అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలోని ప్రాజెక్టులకు ఎక్కువ అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు, జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారని, అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. 'కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా?' అని కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తుందా అని ప్రశ్నించారు. 'పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు..? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు?' అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్‌కు మద్దతిస్తున్న జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి..

'బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు.? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది.? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే, 2023లో అది కూలింది. చిన్న గుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు' అంటూ కేసీఆర్ పాలనా వైఫల్యాలను రేవంత్‌రెడ్డి ఎత్తి చూపారు. '2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ (తాను) సీఎంగా ఉంటాడు. కేసీఆర్ ఈ విషయాన్ని డైరీలోనో, నీ గుండెలపైనో రాసుకో' అని సవాల్ విసిరారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 'ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

### ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి..

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'చంద్రబాబూ, మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలు పెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం.?' అని ప్రశ్నించారు. 'పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ మీరు బాధ్యతగా ఉండండి, మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు.

## ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎంకు షాక్

### - కుమారుడిని అరెస్టు చేసిన ఈడీ



**రాయపూర్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈరోజు అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు, అనంతరం చైతన్యను అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి.

2లో..

## విద్యుత్ సంస్కరణలు

# ప్రారంభించింది నేనే

- అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- ఆంధ్రప్రదేశ్ హైడ్రోజన్ వ్యాలీగా మారుతుందన్న చంద్రబాబు
- ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండాలన్న సీఎం
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు



అమరావతి (ప్రశ్న న్యూస్) హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి

2లో..

## తమ్ముడు లాంటి లోకేష్‌ను

# కలిస్తే తప్పేంటీ.?

### - కేటీఆర్ సంచలన కామెంట్స్

- లోకేశ్ పక్క రాష్ట్ర మంత్రి.. తమ్ముడి లాంటి వారన్న కేటీఆర్
- నాపై చేసే ఆరోపణలకు ఆధారాలు బయటపెట్టాలన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం లేదని ఎద్దేవా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ వేడిగా ఉంటాయి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో.. భారత రాష్ట్ర సమితి

2లో..

## ఉప్పాడ తీరా ప్రాంత కోతకు

# శాశ్వత పరిష్కారం

- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ)

2లో..

## హైడ్రాకు ఏ కళాశాల అయినా ఒక్కటే

- ఒవైసీ కళాశాలపై పదేపదే ప్రశ్నిస్తున్నారన్న రంగనాథ్
- హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన
- సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదన్న రంగనాథ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఒవైసీ కళాశాలల విషయంలో పదేపదే తమను ప్రశ్నిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏ కళాశాల అయినా ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మానవహారం నిర్వహించారు.

2లో..

## రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

### - టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు

2లో..

## భాగ్యనగరాన్ని

# ముంచెత్తిన భారీ వర్షం

### - రహదారులన్నీ జలమయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్లో పలు ప్రాంత్రాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో జనం తడిసి ముద్దయ్యారు. దీనికితోడు వరదనీరు రహదారుల పైకి రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కార్యాలయాల్లో విధులు ముగించుకుని ఇళ్లకు చేరుకునే ఉద్యోగులు వర్షంలో అవస్థలు పడ్డారు. దీంతో వారు మెట్రోలైన్ కింద భాగంలో, దుకాణాల వద్ద తల దాచుకున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నాలాల నుంచి మురుగు ఉప్పొంగి ప్రవహిస్తోంది.

2లో..

## హైదరాబాద్‌లో భారీగా వరదలు

### - అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి అనేక ప్రాంతాలు నీట మునిగాయి. లోతట్టు కాలనీల్లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈ మేరకు హైదరాబాద్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా

2లో..

## ఆర్జీ కార్ హత్యాచార నిందితులను టీఎంసీ కాపాడే ప్రయత్నం

### - మమతపై మోదీ విమర్శలు



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న భారత్ సంకల్పం గురించి ఇప్పుడు ప్రపంచమంతా చర్చ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. దేశంలో కనిపిస్తున్న

2లో..

## కేంద్రం నుంచి సాయం అంటూ
# వాట్సాప్ సందేశం వస్తే జాగ్రత్త

రూ. 46,715 సాయంగా ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయించిందని, రిజిస్టర్ చేసుకోవాలంటూ వాట్సాప్‌లో ప్రచారం జరుగుతోందని, కానీ ఇందులో వాస్తవం లేదని కేంద్రం ఖండించింది. ఇది ఒక కుంభకోణమని, అలాంటి పథకాన్ని దేనినీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు చేసింది. ఇలాంటి లింకులు వస్తే క్లిక్ చేయవద్దని, ఎవరికీ షేర్ చేయవద్దని హెచ్చరించింది. సైబర్ నేరగాళ్ల మాయలో పడవద్దని సూచించింది.

# మహారాష్ట్ర వద్దు.. తెలంగాణ ముద్దు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను కలిసి వినతి పత్రం అందజేశారు. మేము తెలంగాణలోనే ఉంటామని, మహారాష్ట్రతో తమకు సంబంధం లేదని అంటున్నారు. ఓటు, ఆధార్, రేషన్ కార్డుల ఆధారాలు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని, తమను తెలంగాణలోనే కొనసాగించాలని కలెక్టర్ ను కోరారు. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దులో ఉన్న కెరమెరి మండలంలోని 12 గ్రామాల వివాదం ప్రస్తుతం కోర్టులో కొనసాగుతోంది. 1987లో ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేర్చుకోవడంతో వివాదం మొదలైంది. అప్పటి నుంచి రెండు రాష్ట్రాలు పాలించడంతో పాటు రెండు రాష్ట్రాల నుంచి సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు తమ ఓటు హక్కును వినియోగించే అరుదైన అవకాశం కూడా లభించింది.

# కంటెంట్ క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్

వినియోగదారులు ఉన్న నేపథ్యంలో, ఈ ఫీచర్ చిన్న క్రియేటర్లకు తమ కంటెంట్‌ను విస్తృత స్థాయిలో, ఎక్కువమంది ప్రేక్షకులకు చేరవేసే అవకాశం కల్పిస్తుంది. 'హైప్' ఫీచర్‌లో భాగంగా, క్రియేటర్లు తమ వీడియోలను 'హైప్' చేయడానికి వినియోగదారులు ఓటు వేయవచ్చు. ఈ ఓట్ల ఆధారంగా యూట్యూబ్ అల్గారిథమ్ ఆ వీడియోలను ఎక్కువ మందికి సిఫార్సు చేస్తుంది. ఈ ఫీచర్‌లో పాల్గొనే ఛానెళ్ల కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను పాటించాలి అంతేగాకుండా వారి వీడియోలు ఒరిజినల్ కంటెంట్‌తో ఉండాలి. ఈ విధానం ద్వారా చిన్న క్రియేటర్లు అల్గారిథమ్‌లో దాగిపోకుండా, తమ పనిని ప్రదర్శించే అవకాశం పొందుతారు. ఈ ఫీచర్ భారతదేశంలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది, ఎందుకంటే భారత్ యూట్యూబ్‌కు అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి. ఇక్కడి క్రియేటర్లు విభిన్న సంస్కృతులు, భాషలు, ఆసక్తులను ప్రతిబింబించే కంటెంట్‌ను రూపొందిస్తున్నారు. ఉదాహరణకు, యషి టాంక్ వంటి క్రియేటర్లు యూట్యూబ్‌ను ఉపయోగించి తమ వ్యాపారాన్ని 30 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లతో విస్తరించారు. అలాగే, ఊర్మిళా నింబాల్కర్ వంటి క్రియేటర్లు తమ ఛానెళ్ల ద్వారా జీవనశైలి, విద్య కంటెంట్‌తో 9 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లను సంపాదించారు. యూట్యూబ్ 'హైప్' ఫీచర్ చిన్న క్రియేటర్లకు ఆర్థిక అవకాశాలను కూడా మెరుగుపరుస్తుంది. 2023 ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ రిపోర్ట్ ప్రకారం, యూట్యూబ్ భారతదేశంలో 9 లక్షల ఫుల్ టైమ్ ఉద్యోగాలకు మద్దతు ఇస్తోంది. ఈ ఫీచర్ ద్వారా క్రియేటర్లు తమ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, కొత్త వృత్తి మార్గాలను అన్వేషించవచ్చు. ఈ కొత్త ఫీచర్ భారతీయ క్రియేటర్లకు గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం కల్పిస్తూ, స్థానిక సంస్కృతిని ప్రపంచానికి చాటుతుంది.

# ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎంకు షాక్

ఈ వ్యవహారంలో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ, మద్యం సిండికేట్‌కు రూ. 2 వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేపట్టారు. చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఈడీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు.

### రూ.2161 కోట్ల రూపాయలకు పైగా సంపాదన

ఈ లిక్కర్ స్కామ్‌లో రూ. 2,161 కోట్లకు పైగా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపిస్తోంది. 2019 నుంచి 2022 మధ్య కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ స్కామ్ జరిగిందని పేర్కొంది. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, లిక్కర్ వ్యాపారులతో కూడిన ఒక సిండికేట్ ఈ అక్రమ కార్యకలాపాలను నిర్వహించిందని, ఇది రాష్ట్ర ఖజానాకు భారీ నష్టాన్ని కలిగించిందని ఈడీ వెల్లడించింది.

### గతంలో ఐఏఎస్ అధికారి కూడా అరెస్ట్

ఈ కేసులో గతంలో ఐఏఎస్ అధికారి అనిల్ తూతేజా, లిక్కర్ వ్యాపారి అన్వర్ ఢేబర్ (రాయ్‌పూర్ మేయర్ సోదరుడు) సహా పలువురిని ఈడీ అరెస్ట్ చేసింది. మాజీ ఎక్సైజ్ మంత్రి కవాసి లఖ్మా, మాజీ చీఫ్ సెక్రటరీ వివేక్ ఢండ్ వంటి 70 మంది వ్యక్తులు, కంపెనీలపై కూడా ఛత్తీస్‌గఢ్ ఈఓడబ్ల్యూ/ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈడీ దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు సుమారు రూ. 205 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు.

# విద్యుత్ సంస్కరణలు
# ప్రారంభించింది నేనే

గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ "గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్‌ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది.

అలాగే కేఎస్‌హెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# హైడ్రాకు ఏ కళాశాల అయినా ఒక్కటే

నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఒవైసీ కాలేజీల విషయంలో తమ నిర్ణయాన్ని చాలా స్పష్టంగా చెప్పామని, హైడ్రా సామాజిక కోణంలోనే పని చేస్తుందని అన్నారు. ఒవైసీ కళాశాలలను 2015-16లో నిర్మించారని, కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదని, నగరంలో 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ కాలేదని ఆయన అన్నారు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ జారీ చేశారని, 540 చెరువులకు పదేళ్ల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారని రంగనాథ్ వివరించారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రక్రియలో ఉన్న సమయంలో ఎవరికి తోచింది వారు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అనధికారిక నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. ఒవైసీ కళాశాలపైనే ఎందుకు అంత ఆసక్తి అని ఆయన ప్రశ్నించారు. హైడ్రాకు ఏ వర్గం కళాశాల అయినా ఒకటే అని స్పష్టం చేశారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆక్రమణల వెనుక చాలామంది పెద్దలు ఉన్నారని, వాళ్లు తప్పించుకోవడానికి పేదలను ముందుకు తీసుకువస్తున్నారని చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలు పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

# ఉప్పాడ తీరా ప్రాంత కోతకు శాశ్వత పరిష్కారం

ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

# తమ్ముడు లాంటి లోకేష్‌ను కలిస్తే తప్పేంటీ.?

కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య జరుగుతున్న రాజకీయ వాదోపవాదాలు ఒక నాటకాన్ని తలపిస్తున్నాయి. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం చేశాయి.

### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ వ్యాఖ్యలు..

'రేవంత్‌రెడ్డికి ఎప్పటికీ కేసీఆర్ స్థాయి రాదు' అంటూ కేటీఆర్ తన విమర్శలకు పదును పెట్టారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణను అనేక రంగాల్లో నెం.1గా నిలిపామని గుర్తు చేశారు. తాము తప్పు చేయలేదు కాబట్టే ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. "ఆధారాలు లేకుండా డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారు" అని కేటీఆర్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 'దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం?' అని ప్రశ్నిస్తూ, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. "ఇంకెంతకాలం ఆరోపణలు చేస్తారు? కాంగ్రెస్ ఇచ్చిన హామీల సంగతేంటి?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

### లోకేష్‌తో భేటీ, బనకచర్ల వివాదం..

ఏపీ మంత్రి నారా లోకేష్‌తో కేటీఆర్ అర్ధరాత్రి రహస్యంగా కలిశారన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. "నేను లోకేష్‌ను కలవలేదు, కలిసినా తప్పేంటి.? లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం నాకేంటి?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలు చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి రహస్య ఒప్పందం బయటపడటంతో చేస్తున్న 'డైవర్షన్ పాలిటిక్స్' అని కేటీఆర్ విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలోనూ రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. "బనకచర్లపై చర్చించామని ఏపీ మంత్రి నిమ్మల అన్నారు, కానీ చర్చించలేదని రేవంత్ చెప్పారు. ఇందులో నిజం ఏది?" అంటూ నిలదీశారు.

### అసెంబ్లీ చర్చకు కేటీఆర్ సిద్ధం..

"అసెంబ్లీలో చర్చిద్దామంటున్నారు, మా మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధం" అని కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డిని "మానసిక హాస్పిటల్‌లో చూపించాలి" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. 'రేవంత్‌లా నేను దొంగను కాదు, సంచులు మోయలేదు' అంటూ కేటీఆర్ వ్యంగ్య బాణాలు విసిరారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పగించి తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్ని నిజాలను బయటపెడతానని కేటీఆర్ ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు

# భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం



మరోవైపు ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. వరద నీటి కారణంగా ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ మాన్సూన్ బృందాలు వరద నీటిని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. మూసాపేట, అమీర్‌పేట, బేగంపేట, మియాపూర్, కూకట్‌పల్లి, ప్రగతినగర్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. బోయిన్పల్లి, మారేడ్‌పల్లి, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, సికింద్రాబాద్, అల్వాల్, తిరుమలగిరి ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, కవాడిగూడ, భోలక్‌పూర్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్‌లో వాన దంచికొట్టింది. రాజేంద్రనగర్, అత్తాపూర్, మణికొండ, గండిపేట్, నార్సింగి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, హైటెక్సిటీ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్డుపై వరద నీరు ప్రవహించడంతో గచ్చిబౌలి బయోడైవర్సిటీ నుంచి ఐకియా మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. హైటెక్సిటీ నుంచి కేపీహెచ్‌బీ మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మియాపూర్- గచ్చిబౌలి మార్గంలో వరద నీరు రహదారిపైకి చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా మలక్‌పేట్, మూసారంబాగ్ ప్రాంతాల్లో రోడ్లపై వరద చేరి చెరువులను తలపిస్తోంది. మరికొన్ని చోట్ల వరద నీటిలో కార్లు సైతం మునిగాయి. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా పలుచోట్ల అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు. మరోవైపు ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. యూసఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్నిచోట్ల మ్యాన్‌హోళ్లు తెరుచుకున్నాయి. నాచారం భవానీనగర్‌లో మోకాలి లోతు వరద నీరు ప్రవహించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరమైనతే తప్ప బయటకు రావొద్దని తెలిపింది. మారేడ్‌పల్లి పికెట్ ప్రాంతంలో అత్యధికంగా 11.28 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. మారేడ్‌పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్ ప్రాంతాల్లో 11 సెం.మీ, ఉప్పల్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో 10 సెం.మీ, అంబర్‌పేట, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో 8 సెం.మీ వర్షపాతం కురిసింది. హైదరాబాద్‌లో భారీ వర్షం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్‌లో భారీగా వరదలు

ఉండాలని సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షానికి ఐటీ ఏరియా, కొండాపూర్, ఐకియా, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ లో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. ఈ మేరకు రోడ్లపైకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలకు సికింద్రాబాద్ లోని 'పైగా'కాలనీ నీట మునిగింది. కాలనీలో ఉన్న ఇళ్లలోకి భారీ చేరిన వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికంగా కొన్ని పరిశ్రమలు, షోరూమ్స్ ఉద్యోగులు వరద నీరులో చిక్కుకున్నారు. అలా చిక్కుకున్న వారందరినీ బోట్ల సాయంతో బయటకు తీసుకువచ్చారు హైడ్రా అధికారులు. మరోవైపు భారీ వర్షాల హెచ్చరికలతో అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్ సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పర్యటిస్తున్నారు. సికింద్రాబాద్ ప్రాంతలోని పైగా కాలనీ నీట మునిగింది. హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్ లు కూడా రంగంలో దిగి సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. మాసబ్ ట్యాంక్, హైటెక్ సిటీ, అయ్యప్ప సొసైటీ, గాజులరామారం, కూకట్ పల్లి, హాఫిజ్‌పేట్ వంటి ప్రాంతాల్లో భారీగా వరదనీరు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆర్జీ కార్ హత్యాచార నిందితులను
# టీఎంసీ కాపాడే ప్రయత్నం

మార్పులే అందుకు కారణమని, వాటిపైనే అభివృద్ధి చెందిన భారత్ అనే భవనం నిర్మితమవుతుందని చెప్పారు. బంగాల్‌లో ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాలకు సంబంధించి 5వేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం దుర్గాపూర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్జీ కార్ ఆస్పత్రిలో జరిగిన హత్యాచార ఘటనలో టీఎంసీ ప్రభుత్వం నిందితులను కాపాడే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలు గౌరవించబడుతున్నట్లు చెప్పారు. తమకు బెంగాల్ అస్థిత్వమే ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపైనా విరుచుకుపడ్డారు మోదీ. టీఎంసీ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు అన్ని హద్దులను దాటివేసిందని ఆరోపించారు. ఇప్పుడు అక్రమణదారులను రక్షించేందుకు ఏకంగా రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అవినీతి, బుజ్జగింపు రాజకీయాల వల్ల బంగాల్ యువత నష్టంగా మారిందని అభిప్రాయపడ్డారు. టీఎంసీతో పాటు కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు సైతం బంగాల్ను పట్టించుకోలేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పొత్తులో ఉన్న టీఎంసీ, లెఫ్ట్ పార్టీలు బంగ్లాకు శాస్త్రీయ భాష హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బంగాల్కు ఉద్యోగాల కోసం వచ్చేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. బంగాల్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఇదంతా టీఎంసీ చేసిన పరిపాలన ఫలితమని తెలిపారు. వారి పాలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించిందని, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలు సైతం ఆసక్తి చూపించడం లేదని చెప్పారు.

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. "పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు. "ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు. "రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు, పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్ర వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి" అని అన్నారు.

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. "జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్, సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేశ్ నాకు కోటి రూపాయలు ఇస్తానని ఆశ చూపారు అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టం కొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి" అని ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను కూడా ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

# రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల బృందం భేటీ



**అమరావతి** వెలగపూడి సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు హజరయ్యారు. ఇతర రాష్ట్రాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరుపై చర్చ జరిగింది. పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో చర్చ జరిపారు. మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది.

## ప్రజాస్వామ్యంలో

# జర్నలిస్టులు మూలస్తంభాలు.

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.

**జగిత్యాల** ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,హైదర్ అలీ,సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేశ్,టిన్యూస్ మనోజ్,మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు.హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని,జర్నలిస్టులకు ఆరోగ్యపథకాన్ని ప్రవేశ పెట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజేన్స్ సంఘం అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,యూసుఫ్,యాకుబ్ హుస్సేన్,కస్తూరి శ్రీమంజరి,గంగంజలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతో

# లబ్ధి చేకూరుస్తున్నాం

**జమ్మికుంట :** శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు, మాట్లాడుతూ!– కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేస్తున్నాడని.– పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని..– ఏకే 47 అయి జనాలను హింసిస్తావా? అని ఎద్దేవా చేశారు.– కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు ఉన్నాయన్నారు.జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18, వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, లాంటివి పథకాలు ప్రవేశపెట్టామని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని, కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు...

## అంతరాయం లేని

# విద్యుత్ సరఫరానే లక్ష్యం

- పిఎమ్ సూర్యఘర్ పథకంపై విస్తృత అవగాహన
- వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు వేగవంతం
- ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ను తగ్గించండి
- విద్యుత్తు బకాయిలను వసూలు చేయండి
- సమీక్షా సమావేశంలో సిఎండి కె. సంతోష రావు

**తిరుపతి :** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శు క్రవారం సంస్థ అధికారులతో సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లోనే నివాసం వుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. సంస్థ పరిధిలో ఈ యేడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఫీడర్ ట్రిప్పింగ్స్ గరిష్ఠంగా అనంతపురం సర్కిల్లోనూ, అలాగే కనిష్ఠంగా కర్నూలు సర్కిల్లోనూ నమోదైనట్లు తెలిపారు. ఫీడర్ ట్రిప్పింగ్స్ పై సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను వినియోగదారులకు సమగ్రంగా వివరించి సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల పొలాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను గుర్తించినట్లయితే వాటిని వెంటనే మార్చాలని, లూజ్ లైన్లను సరిచేయాలని సూచించారు. సంస్థలో సబ్ స్టేషన్లు, లైన్ల నిర్వహణా పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కోరారు. లైన్ లాసెస్ ను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. పెండింగ్ వున్న వర్క్ ఆర్డర్స్ ను వెంటనే క్లోజ్ చేయాలని, వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంస్థ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్స్ ను తగ్గించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్స్ ఎక్కువగా వున్నట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేయడం ద్వారా సంస్థ మనుగడకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/టెక్నికల్, హెచ్ఆర్డి కె. గురవయ్య, డైరెక్టర్/ప్రాజెక్ట్స్ పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డిఎస్ వరకుమార్, కె.ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, పి. హెచ్. జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఎన్. శోభావాలెంటీనా, కె. రామమోహన్ రావు, పి. మురళి, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సురేంద్ర రావు, మురళి, శ్రీకాంత్, చక్రపాణి, నరేంద్రనాథ్, రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు విజయన్, రమణ, ఉమాపతి, సంపత్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, శేషాద్రి శేఖర్, ఇస్మాయిల్ తోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# మేళ్లచెర్వులో భారీ వర్షం

**సూర్యాపేట** మేళ్లచెర్వు, చింతలపాలెం మండలం లో భారీ వర్షం కురిసంది. రేవూరు గ్రామంలో కురిసిన వర్షానికి పంటపొలాలు మునిగాయి. రోడ్డు మీద వరద నీరు పారుతోంది. చింతలపాలెం మండలం గుడి మల్కాపురం గ్రామంలో కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గుడి మల్కాపురం నుంచి దొండపాడు వెళ్లే బ్రిడ్జి పై నుంచి వరదనీరు పారుతోంది. దాంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికి బ్రిడ్జి పై నీరు వస్తుందని అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకో లేదని స్థానికులు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో మరో రియల్ ఎస్టేట్

# వ్యాపారి ఆత్మహత్య

**రాచకొండ** రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతినడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చనిపోతున్నానంటూ సూసైడ్ నోట్ రాసి బిల్డర్ వెంకటేశ్వర్లు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాద్?మీర్పేట్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీలో భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటూ రియల్ ఎస్టేట్ బిల్డర్గా జీవనం కొనసాగిస్తున్న మర్రి వెంకటేశ్వర్లు(47), రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయాడు. దీంతో ఇంజాపూర్ పరిధిలోని సాయిప్రియ కాలనీలో ఉన్న తన ఫ్లాట్లో, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే చనిపోతున్నాని సూసైడ్ నోట్ రాసి బిల్డర్ వెంకటేశ్వర్లు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రసవానికి పుట్టింటికి పోయి వచ్చేసరికి ఇల్లు అమ్మిన భర్త.

**హైదరాబాద్** ఐటీ ఉద్యోగిని నికిత నల్లూరి శ్రవణులు భార్యాభర్తలు, నాలుగు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న వీరు కూకట్పల్లి శాంతినగర్ లో నివాసం ఉంటున్నారు. పెళ్లి సమయంలో నికిత ఇచ్చిన 48 లక్షల కట్నం డబ్బులతో అడ్వాన్స్ ఇచ్చి ఇద్దరు పేరుతో లోన్ తీసుకొని ఓ ఇల్లు కొన్నారు... గర్భం ధరించిన నికిత ప్రసవానికి పుట్టింటికి పోయి వచ్చేసరికి వారి నివాసాన్ని భర్త భార్యకు తెలియకుండా అమ్మేశారని నికిత ఆవేదన వ్యక్తం చెస్తున్నారు... పుట్టింటి నుంచి తను వచ్చేసరికి వారింట్లో వేరే వారు కాపురం ఉండటంతో కంగుతిన్న భార్య నిఖిత తమ పేరుపై ఉన్న ఇంటిని ఎలా కొన్నారని ఇంట్లో ఉన్న వారిని అడిగితే మేము అద్దె కుంటున్నామని అన్నారు. ఓనర్ నీ రమ్మని అడిగితే రావట్లేదని కూకట్పల్లి పోలీసులను ఆశ్రయించింది ఐటీ ఉద్యోగిని భార్య నిఖిత. పెళ్లి సమయంలో 48 లక్షల కట్నం తో పాటు ఇల్లు కొంటావంటే మరో 5 ఎకరాలు అమ్మి మరీ డబ్బులు ఇస్తే తమ అల్లుడు అన్యాయం చేశాడని నికిత తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు న్యాయం చేయాలని పోలీసులు వేడుకుంటున్నాడు.

## నిర్మాణ సంస్థ హానర్ చేపట్టిన

# నిర్మాణ పనుల్లో ఓ వ్యక్తి మృతి

**కూకట్ పల్లి** ప్రముఖ నిర్మాణ సంస్థ హానర్ చేపట్టిన నిర్మాణ పనుల్లో ఓ వ్యక్తి మృతి చెందాడు. క్రేన్ పై వర్క్ చేస్తున్న ఉమేష్ పటేల్ అనే కార్మికుడు 24 వ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఎటువంటి జాగ్రత్త చర్యలు చేపట్టకుండా పనులు చేయించడంతోటే ఈ సంఘ టన జరిగినట్లు బాధితుల ఆవేదన. మృతదేహంతో కూకట్పల్లి పోలీస్ స్టేషన్కు బాధితులు వచ్చారు.

# అరటి పండ్లు మాత్రమే కాదు..

### అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

**హైదరాబాద్** అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అరటి పండ్లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. అనారోగ్యం బారిన పడిన వారు శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే కేవలం అరటి పండ్లు మాత్రమే కాదు, అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. 100 గ్రాముల అరటి కాడలను తింటే సుమారుగా 16 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం అసలే ఉండవు. పిండి పదార్థాలు చాలా తక్కువగా కేవలం 2 గ్రాములు మాత్రమే ఉంటాయి. అరటి కాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్లు బి6, సి, బి3లతోపాటు పొటాషియం, క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అరటి కాడలను కూడా రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలకు..** అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అరటి కాడలు ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తగ్గుతుంది. అరటి కాడలను తింటే అజీర్తి, అసిడిటీ, గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. పైల్స్ ఉన్నవారికి ఈ కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లను సైతం తగ్గిస్తాయి. అరటి కాడల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. కొవ్వు అసలే ఉండదు. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాడలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**కిడ్నీ స్టోన్లు ఉంటే..**

అరటి కాడ సహజసిద్ధమైన డై యురెటిక్గా పనిచేస్తుంది. ఇది మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. దీంతో మూత్రం ద్వారా వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు విసర్జించబడతాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడకుండా చూస్తుంది. కిడ్నీ స్టోన్లు లేదా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, మూత్రంలో మంట వస్తున్నవారు అరటి కాడలను తింటుంటే చక్కని ఫలితం ఉంటుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఆహారం నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి అరటి కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..** అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను మెరుగ్గా నిర్వహిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు అరటి కాడలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మన శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించేందుకు కూడా అరటి కాడలు పనిచేస్తాయి. వీటిని తింటుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ బెదిరింపు కాల్

### ఓ సాఫ్ట్వేర్ ఇంజినీర్ అరెస్టు

**అమృత్సర్** పంజాబ్లోని అమృత్సర్లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్వేర్ ఇంజినీర్ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమిషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమిషన్ వెల్లడించారు.దూబేకు చెందిన ల్యాప్టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

# జోధ్ పూర్ కు రైలు ప్రారంభం

**హైదరాబాద్ :** హైదరాబాద్, జోధ్పూర్ మధ్య రోజు వారీ డైరెక్ట్ రైలును ప్రవేశపెట్టాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి కిషన్ రెడ్డి చేసిన అభ్యర్థనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఇది జూలై 19న సాయంత్రం 5:30 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభం కానుంది. అశ్విని వైష్ణవ్కు రాసిన లేఖలో హైదరాబాద్, సికింద్రాబాద్లలో నివసిస్తున్న ఉత్తర భారతీయ సమాజాల గణనీయమైన జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్లోని ప్రజా సంక్షేమ సంస్థలు హైదరాబాద్, జోధ్పూర్ మధ్య రోజువారీ రైలు సేవను ప్రవేశపెట్టాలని కోరారు. చాలా కాలంగా ఉన్న ఈ డిమాండ్ వేలాది మందికి ? ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులు, కార్మికులు, యాత్రికులు డైరెక్ట్ కనెక్షన్ లేకపోవడం వల్ల గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి చాలా ముఖ్యమైనది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ రాజధాని నగరం నుండి ఆర్థిక, పారిశ్రామిక, సమాచార సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం, దాని విశ్వనగర స్వభావం భారతదేశం అంతటా ప్రజలు దీనిని తమ కర్మ భూమిగా మార్చుకునేలా చేశాయి. హైదరాబాద్, జోధ్పూర్ మధ్య కొత్త డైరెక్ట్ రైలును ఆమోదించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జీకి హైదరాబాద్ ప్రజల తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# వెల్గటూరు మండలంలో పరువు హత్య

**జగిత్యాల** వెల్గటూరు మండలంలో పరువు హత్య కలకలం రేపింది. ప్రేమించిన పాపానికి యువకుడి మల్లేశం ప్రాణం తీసారు. కత్తులతో దాడి చేసి నరికి చంపారు. మూడేళ్లుగా ప్రేమించుకున్నారని మృతుడి కుటుంబ సభ్యులు అంటున్నారు. కులం తక్కువ వాడిని ప్రేమిస్తావా అంటూ అమ్మాయి మనసు మార్చి దాడి చేశారని ఆరోపించారు. అమ్మాయి వెంట పడుతున్నాడని కేసులు పెట్టి వేధించారని అన్నారు. అమ్మాయికి దూరంగా ఉంటున్న ఫోన్ చేసి మాట్లాడేదని కుటుంబ సభ్యులు అంటున్నారు. అమ్మాయి తండ్రి తో పాటు మరో ముగ్గురు కత్తులతో దాడి చేసి గొడ్డలితో నరికి చంపారని ఆరోపించారు. ప్రేమ పేరుతో అమ్మాయి వెంట పడడంతోనే హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తో పాటు హత్య కేసు నమోదు చేసామని పోలీసులు వెల్లడించారు.

# రైతులకు భరోసాగా ఎర్రబెల్లి పాదయాత్ర

**జనగామ** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.దేవరుప్పుల మండలం నుండి దేవాదుల కెనాల్ కాలువ పాలకుర్తి మండలం గూడూరు వరకు పాదయాత్ర చేపట్టారు. మాజీ మంత్రి మాట్లాడుతూ వానాకాలం లో వర్షాలు కురవక దేవాదుల కెనాల్ కాలువలో నీళ్లు విడుదల చెయ్యకపోవడం తో రైతుల కష్టలు తెలుసుకొని రైతులకు మనోధైర్యాన్ని నింపడానికి పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించి వారం రోజులలో దేవదుల కాలువ లో నీళ్లు వదలకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో లైంగిక వేధింపులు

**మహబూబాబాద్** బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో లైంగిక వేధింపుల ఆరోపణలు గుప్పుమన్నాయి. ఓ ఉపాధ్యాయుడు వేధిస్తున్నట్లు ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఆరోపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు అందుకున్న పోలీసులు, రహస్యంగా విచారణ కొనసాగిస్తున్నారు.

# కోదాడ మహాలక్ష్మి సేవా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం.



**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. రామిశెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళా భక్తులు సీతాలమ్మ తల్లి ,బొడ్రాయి తల్లి ,కట్ట మైసమ్మ తల్లికి సారె సమర్పించారు. అనంతరం కోలాట నృత్యాలతో రంగా థియేటర్ చౌరస్తా నుండి బయలుదేరి కోదండ రామాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్స్, పండ్లు, గాజులు, చలివిడి, కొబ్బరి చెక్కలు, ఒక్కలు తమలపాకులు, జాకెట్ ముక్కలు,అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. రామిశెట్టి కృష్ణవేణి మాట్లాడుతూ, కోదాడ పట్టణం ,పరిసర ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్య, అష్ట, ఐశ్వర్యాలతో పాడి పంటలు అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు, ఈ పూజలు నిర్వహించామని తెలియజేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూనె సులోచన, నాగు బండి జ్యోతి, స్వాతి, మల్లేశ్వరి, దేవి ,గురులక్ష్మి, మాధవి, లలిత, ఇందిరా, మారపనేని మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల డిప్యూటేషన్ ఉత్తర్వులను సవరించాలి

- మండల విద్యాధికారుల తప్పుడు రిపోర్టుల వల్లే సమస్యలు....
- కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్...

**జమ్మికుంట** పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టము చేయాలని ఉద్దేశంతో పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మండల విద్యాధికారులకు అవగాహన లేకపోవడం వలన పూర్తిగా లోపాయికారిగా మారి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నిర్ణయించడం కాకుండా తరగతికొక ఉపాధ్యాయుడు ఉండాలని ఉపాధ్యాయ సంఘాల భావనను పూర్తిగా విస్మరించి తక్కువ విద్యార్థులు ఉన్నారు అనే నెపముతో తీసివేయడం జరుగుతున్నది. మండల విద్యాధికారులను అడిగినప్పుడు మేము పూర్తిగా ప్రభుత్వ నిబంధనకు లోబడే పనిచేస్తున్నామని చెప్పడం జరుగుతున్నది కానీ, ఇల్లంతకుంట మండలము లక్కాజిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఒక ప్రాథమిక ఉపాధ్యాయ టీచర్ను అక్కడి నుండి విద్యార్థులు లేరనే నేపముతో తీసి కనపర్తి హై స్కూల్ కు ఇవ్వడం మరి ఎంతవరకు నిబంధనలకు సరి అయినదో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఎస్జీటీ లు హై స్కూల్ లలో ఉండరాదు అనే భావన నిబంధనలో ఉన్నప్పటికీని ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక ఉన్నత పాఠశాలగా విభజించి ప్రాథమిక పాఠశాల సంఖ్యకు అనుగుణంగా ఇద్దరు ఉపాధ్యాయులనుంచి అందులోకి వెళ్లి ఒక ఎస్ జి టి టీచర్ను హైస్కూల్ కు పంపడం సరైన విధానం కాదని వారు తెలియజేశారు. అదే పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పుడు నలుగురు ఉపాధ్యాయులకు సరిపోయేటువంటి సంఖ్య పాఠశాలలో ఉన్నప్పుడు ఆ నలుగురు టీచర్లు సర్దుబాటు చేయాలి తప్ప ఇద్దరిని తీసివేసి మరో ఇద్దరిని కొత్తవారిని తీసుకోవడం వల్ల విద్యా సంవత్సరంలో విద్యార్థులు గందరగోళానికి గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఇటువంటి సంఘటనలను పునః పరిశీలించి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను సరిచేయాలని వారు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు...

# కృష్ణమాదిగ 25 న భూపాలపల్లి రాక

- వేలాదిగా తరలి రండి మీ హక్కులను సాధించుకోండి

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వికలాంగుల జిల్లా సదస్సు ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగింది. జిల్లా కో ఇన్చార్జి. అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మంద మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ను తప్పి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని. వికలాంగులకు 6000 .వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమాలు అమలు చేయాలని వారి ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్ల ను నెరవేర్చాలని అన్నారు. ముఖ్యఅతిథిగా రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 25న రానున్న తరుణంలో గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పైన పోరాటానికి మరో మారు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేయటం లో మొదటి అడుగులో వుందని మ్యానిఫెస్టోలో పెట్టినా హామి ఇంత వరకూ అమలు చేయక పోవడం చాలా హీనమైన చర్య అని దివ్యాంగులకు ఇచ్చిన మాట కూడా నిలపెట్టుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయం చెయ్యాలని అదే కాకుండా . మంద కృష్ణమాదిగ భూపాలపల్లి కి రానున్న తరుణంలో వికలాంగుల ఆత్మగౌరవాన్ని మరో మారు సాటి చెప్పేలా ఉండాలని అన్నారు వి ఎచ్ పి ఎస్ .జిల్లా ఇన్చార్జి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు అండగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు మన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి మరో మారు మన వెను వెంట ఉండటానికి సిద్ధంగా ఉన్నారని జిల్లాలోని వికలాంగుల సమాజం పెద్ద మొత్తంలో భూపాలపల్లి నీ చుట్టు ముట్టేలా. తరలిరావాలని మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## వన భోజనాలు లాంటి చిరు వేడుకలు మైత్రీ బంధాన్ని పెంపొందిస్తాయి

- సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు : చౌటపల్లి వెంకటేష్
- ఘనంగా సెల్ పాయింట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనోత్సవం





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనభోజనాలు వైభవంగా నిర్వహించారు. అధ్యక్షులు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో సభ్యులు నిర్మల్ జిల్లా, అడెల్లి పోచమ్మ ఆలయానికి బస్సులో తరలివెళ్లారు.ప్రారంభంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి బస్సు యాత్రను ప్రారంభించారు. అనంతరం అందరూ ఆనందంగా పర్యావరణం మధ్య ఆటపాటలతో, భోజనాలతో సరదాగా రోజును గడిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, "సెల్ పాయింట్ యజమానుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించేందుకు,ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు."ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు సెల్ పాయింట్ యజమానులు,సభ్యులు పాల్గొన్నారు.

# కూల్చి వేతలు..! కరెంటు కష్టాలు...!!

- కరెంట్ కోతలతో స్థానిక ప్రజల ఇబ్బందులు
- పాఠశాలల విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి
- ముందస్తు సమాచారం ఇవ్వని సెస్ అధికారులు
- సమస్యలపై స్పందించని పట్టణ సెస్ ఏ ఈ







**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ,రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా అధికారులు గత కొన్ని రోజుల నుండి రోడ్డు విస్తరణ పనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు.విస్తరణ పనుల్లో భాగంగా రాజన్న ఆలయం నుండి తిప్పాపూర్ బస్టాండ్ వరకు ప్రధాన రహదారి విస్తరణకు ఇరువైపులా ఉన్న భవన నిర్మాణాలను అధికారులు జేసీబీలతో కూల్చి వేయిస్తున్నారు. ఈ తరుణంలో సెస్ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానికంగా ఉండే మంటప హనుమాన్ ఆలయం,పాత కూరగాయల మార్కెట్,కుమ్మరి గుడి వీధి, వేణుగోపాల స్వామి గుడి వెనుక,రామ మందిరం వీధి, జాతర గ్రౌండ్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.శుక్రవారం ఉదయం 6.00 గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిపేశారని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో నీటి ఇబ్బందులు, ఉద్యోగ, వ్యాపార కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు.అలాగే పాత కూరగాయల మార్కెట్ పరిధిలోని పాఠశాలల్లో కరెంట్ లేకపోవడంతో నీరు వసతి లేక విద్యార్థులు టాయిలెట్ వినియోగంలో అసౌకర్యానికి గురి కావాల్సిన పరిస్థితితో పాటు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి పడ్డట్లు సమాచారం. కరెంట్ కోతలకు సంబంధించి అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. దీంతో నానా తంటాలు పడాల్సివస్తుందని, ఇకనైనా ముందస్తు సమాచారం ఇస్తే ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేసుకుంటామని స్థానిక ప్రజలు కోరుతున్నారు.సమాచారం అందుకున్న "ప్రజా ప్రశ్న దినపత్రిక" ప్రతినిధి వేములవాడ పట్టణ సెస్ ఏఈకి వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసినా,స్పందించక పోవడం గమనార్హం.

## వేములవాడ కురుమ సంఘం మండల కమిటీ ఎన్నికలకు సన్నాహాలు

- కురుమ సంఘం మాజీ జిల్లాధ్యక్షులు : ఏనుగుల కనకయ్య పిలుపు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్రహారంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ "కురుమ సంఘం సమాజ అభివృద్ధికి అంకితమైన సంస్థ. గత కమిటీ విధివిధానాల ప్రకారం తన పదవీకాలం పూర్తయ్యింది.తదుపరి నాయకత్వాన్ని సమర్థంగా ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా జూలై 25వ తేదీన వేములవాడ రూరల్, వేములవాడ పట్టణ మండలాల కమిటీలను పునరుద్ధరించబోతున్నాం. ఆ రోజున క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ జరగనుంది. సభ్యులంతా చురుకుగా పాల్గొని తమ హక్కును వినియోగించుకోవాలి", అని తెలిపారు.అలాగే ప్రతి కురుమ సంఘం నాయకుడు, కార్యకర్త, యువకులు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘంలో క్రియాశీల పాత్ర వహించగల యువతకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు

- కేవలం వార్తల్లో ఉండేందుకే మహేష్ గౌడ్ అబద్దాలు చెప్పడాన్నే పనిగా పెట్టుకున్నారు
- మైనంపల్లి హనుమంతరావు ఉడత ఊపులకు భయపడే వారు ఎవ్వరూ లేరు
- ఇంచార్జీ మంత్రి వివేక్ జిల్లా కు ఏం చేస్తారో చెప్పకుండా చవకబారు మాటలు మాట్లాడారు
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు... కేసీఆర్ ,హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజతైనా నిజాలు లేవు, కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షుడుని పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా .రేవంత్ మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడం లో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడం లో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి. కేసీఆర్ ,హరీష్ రావుల రాజకీయ అనుభవం ముందు మీరు ఎంత. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో %టతీఎఎ% పరిమితి కి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కేసీఆర్ ని తప్పుబట్టడానికి సిగ్గు ఉండాలి . ఏడాది లో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక తో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .నెలకు పది వేల కోట్ల అప్పు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలి .కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రంగా మార్చారు. తెలంగాణ లో అనేక శాశ్వత ఆస్తులు సృష్టించిన ఘనత కేసీఆర్ ది. కేసీఆర్ వచ్చాకే కరెంటు కు సాగు తాగు నీళ్లకు నోచుకోని తెలంగాణ అన్నింటా సర్ప్లస్ అయ్యింది. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతల పై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు. స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు .నదీజలాల్లో రేవంత్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని అంకెలతో సహా బయటపెట్టినందుకే మా హరీష్ రావు పై మహేష్ గౌడ్ రంకెలు వేస్తున్నారు.రాహుల్ గాంధేమో రాజ్యాంగం పట్టుకుని దేశం తిరుగుతుంటే రేవంత్ ,మహేష్ కుమార్ గౌడ్ ల నుంచి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల దాకా రాజకీయ కట్టుబాట్లు దాటి ప్రవర్తిస్తున్నారు. సాగునీటి రంగం మీ కాంగ్రెస్ నేతల ఎత్తులు హరీష్ రావు అనుభవం ,పరిజ్ఞానం ముందు నిలబడేవి కావు .హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను టైం ఉన్నపుడు చూడండి. ఇందిరా గాంధీ 1984 లో మరణించారు, 40 యేండ్లు దాటింది అయినా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జాలేస్తుంది. కెసీఆర్ మెదక్ బిడ్డ ..మెదక్ ప్రజలకు ఎవరేమిటో అంతా తెలుసు. నిజామాబాద్ నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పాల్సిన అవసరం లేదు .మెదక్ జిల్లా కేంద్రంగా మారినా ,మెడికల్ కాలేజీ వచ్చినా ,ఘనపురం ఆయకట్ట సమర్థం పెంచడం, చెక్ డ్యామ్ ల నిర్మాణం కేసీఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు.బనక చర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు .ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు ..వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .అసెంబ్లీ ని ప్రభుత్వం లో ఉన్నవాళ్లు పెడతారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. అసెంబ్లీ పెట్టండి చర్చకు సిద్ధం అని హరీష్ రావు గారు రోజూ చెబుతున్నారు, అసెంబ్లీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గౌతమ్ మోడల్ స్కూల్‌లో పచ్చదనం..! సంప్రదాయాల సందడి...!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న చర్యలతో పాటు ఆషాడమాసాన్ని పురస్కరించుకొని మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు వివిధ రకాల మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పర్యావరణ రక్షణపై అవగాహన కల్పిస్తూ, "ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలి" అనే నినాదంతో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బూర ఉమా–రమేష్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు అందించే అమూల్యమైన బహుమతి. పచ్చదనం పెరగడంతోపాటు వాతావరణం కూడా శుభ్రంగా ఉంటుంది," అని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ హరికిషన్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ఒక సామాజిక బాధ్యత. విద్యార్థుల్లో ఈ విధమైన కార్యక్రమాలు చైతన్యం కలిగిస్తాయి," అని పేర్కొన్నారు.అనంతరం ఆషాడమాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మెహందీ వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులు,బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చేతులకు మెహందీ అలంకరణతో పాఠశాల ఆవరణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆషాడ మాస సంప్రదాయాల ప్రాధాన్యతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు తోడ్పాటును అందించారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సన్మానించిన

కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు ఘన్పూర్ హరీష్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని శుక్రవారం నాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటనలో భాగంగా నర్సాపూర్ నుండి ఏడుపాయల దుర్గ భవాని దర్శనం కోసం వెళ్తున్న సందర్భంలో కొల్చారం మండల లోని మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మండల అధ్యక్షుడు ఘన్పూర్ హరీష్ రావు ఆధ్వర్యంలో స్వాగతం పలికి వారిని పూలమాలతో శాలువతో ఘనంగా సత్కరించి శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి ఫోటోను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు అందజేయడం జరిగింది తదుపరి ఏడుపాయల వన దుర్గ భవాని దర్శించుకోవడానికి ఆలయ పూజారిలు శంకర్ శర్మ, పార్థివ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి జరుగుతుందన్నారు వచ్చి స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రబారి చంద్ర గౌడ్ , జిల్లా నాయకులు సామల యాదగిరి , రాజేంద్ర గౌడ్ , చింతల యాదగిరి , జిల్లా కౌన్సిల్ ఎంచర్ల శేఖర్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి గిరి, రవి, నాని మండల ఉపాధ్యక్షులు యోగొండ, వెంకట్, రవి గౌడ్, చంద్రశేఖర్, మండల కార్యదర్శి శివలాల్ రాష్ట్రానికి అధ్యక్షులు పూల్ సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు క్రిష్ణ, మైనారిటీ మోర్చా ఖలీల్, బూత్ అధ్యక్షులు సత్య నారాయణ, దుర్గాప్రసాద్ , ఉశయ్య, అంజనాయక్, క్రిష్ణ, క్రిష్ణ గౌడ్, కృష్ణ ముదిరాజ్, గంగరాజు, పోచందర్, ఆంజనేయులు, కృష్ణ, గోవర్ధన్, లింగం,, అంజి, కృష్ణ, మహేష్, అనీల్, మండలం సీనియర్ నాయకులు ప్రకాష్, శివ,మహేష్,సంతోష్,మాన్యైన్య, సంగమేష్ బిజెపి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో సిపిడిఓ కార్యాలయం ముందు ధర్నా

వినతి పత్రం అందజేత




రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో సిపిడిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా షేర్ లింగంపల్లి ప్రాజెక్టులో అంగనవాడి లోకల్ సమస్యల పరిష్కారం కోసం సిడిపిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి కవిత హాజరై సిడిపిఓ కవిత మేడం కి వినతిపత్రం ఇచ్చి అనంతరం ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్ మండలం గండిపేట మండలం శేర్లింగంపల్లి మండల పరిధిలో అంగన్వాడి సెంటర్ కు సంబంధించిన గ్యాస్ కన్స్యూమర్ నంబరు కోసం పై అధికారులు 2500 చెల్లిస్తేనే గ్యాస్ కన్స్యూమర్ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని ఫేస్ క్యాప్చర్ కాకపోతే లబ్ధిదారులైన పిల్లలకు వారి కుటుంబాలకు సంబంధించిన ఫుడ్డు ఎగ్స్ బాలామృతం ఇవ్వకూడదని సూపర్వైజర్లు చెబుతా ఉన్నారు. బస్తీల్లో పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్లోకి వచ్చి తీవ్ర ఇబ్బందులు గురి చేస్తూ గొడవకు దిగుతున్నారని అన్నారు. ఆ సమస్య వల్ల పెండింగ్ లో ఉన్న గ్యాస్ వెజిటేబుల్,ఆరు నెలల స్కూలు రెంట్లు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని. ఫేస్ క్యాప్షన్, ఆన్లైన్ ను ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే ఆన్లైన్ పనిచేస్తుంది దాని తర్వాత ఆన్లైన్ విధానం పనిచేయక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.సూపర్వైజర్లు వేధింపులు అరికట్టాలి సూపర్వైజర్లు ఫోన్ చేసినప్పుడు అప్పుడు ఫోన్ ఎత్తకపోతే దాన్ని భూతద్దంలో పెట్టి చూయిస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. పై అధికారులకు స్క్రీన్ షాట్ తీసి ఫోన్ చేయట్లేదు అని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పక్కా భవనాలు లేక ప్రభుత్వం ఇచ్చే కిరాయిలు సరిపోక అంగన్వాడి స్కూళ్లు నిర్వహించాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అంగన్వాడి టీచర్స్ కు అనేక ఆన్లైన్ పనుల కోసం టీచర్లకు ట్యాబులు అందించాలన్నారు. పక్కా భవనాలు నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న ఒక నెల వేతనం వెంటనే చెల్లించాలి అని తెలిపారు. కొన్ని సమస్యలను సిడిపిఓ సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు బచ్చలకూర స్వామి. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగమణి. సుధారాణి. అనిత, మాధవి,షమీం బేగం, సుమలత, రజిత, గౌసియా, భాగ్య. వీరితోపాటు అంగన్వాడి టీచర్స్, తదితరులు, పాల్గొన్నారు.

# హీరోయిన్ లీడ్ రోల్ అంటే అందరూ వెనక్కే..

కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ లో వస్తున్న లేటెస్ట్ మూవీ పరదా. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వస్తున్న ఈ సినిమాను ప్రవీణ్ కంద్రేగుల డైరెక్ట్ చేశారు. ఈ మూవీలో దర్శనా రాజేంద్రన్ కీ రోల్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే నెల ఆడియన్స్ ముందుకు రాబోతుంది రిలీజ్ కు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసేశారు. ఈ సినిమా నుంచి ఓ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ ఈవెంట్ కు హాజరైన అనుపమ పరమేశ్వరన్ ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఓ అమ్మాయి లీడ్ రోల్ గా సినిమా పోస్టర్ చూస్తేనే అందరూ వెనక్కి వెళ్లిపోతారని .. ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఓటీటీలు కూడా ముందుకు రావని అంది అనుపమ. ఆడియన్స్ కూడా అంతగా ఎంకరేజ్ చేయరని చెప్పుకొచ్చింది. అయితే అది తప్పని తాను అనటం లేదని.. కానీ ఫ్యాక్ట్ మాత్రం అదేనని చెప్పింది. ఆ రియాల్టీ నుంచి వచ్చిన సినిమానే పరదా అన్న అనుపమ.. ఏడాది క్రితమే పూర్తైన ఈ సినిమా ఇప్పుడు రిలీజ్ కు రెడీ అయిందని తెలిపింది. రిలీజ్ డేట్ కోసం చాలా కష్టపడ్డామని.. చివరకు ఆగస్ట్ 22న ఆడియన్స్ ముందుకు రాబోతుందని చెప్పుకొచ్చిందీ భామ.



# కూలీ వదలబోతున్న బ్రహ్మాస్త్రం

అభిమానులే కాక సగటు ప్రేక్షకుల్లోనూ విపరీతమైన ఎగ్జైట్ మెంట్ కలిగిస్తున్న కూలి ప్రమోషన్ల పరంగా ఏ అవకాశాన్ని వదిలి పెట్టడం లేదు. ముఖ్యంగా తెలుగు మార్కెట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టి వార్ 2కి మరింత టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు ఏం చేయాలో అంతా చేస్తోంది. అందులో భాగంగానే జూలై 22 హైదరాబాద్ లో సాంగ్ లాంచ్ ఈవెంట్ ఫిక్స్ చేసుకుంది. భాగ్యనగరంలో మొదటిసారి అనిరుధ్ రవిచందర్ లైవ్ కన్సర్ట్ చేయబోతున్నాడు. ముందస్తు అంచనాల ప్రకారం దీనికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ తరలి రాబోతున్నారు. వేడుక జరగబోతున్న క్వేక్ అరేనా సామర్థ్యం కన్నా రెట్టింపు రావొచ్చని నిర్వాహకులు లెక్క వేస్తున్నారు. ఇది బ్రహ్మాస్త్రం ఎందుకవుతుందంటే పబ్లిసిటీలో ఇప్పుడీ ఈవెంట్ చాలా కీలకం కానుంది. అనిరుద్ ప్రత్యక్షంగా ఇచ్చే వైబ్ మాములుగా ఉండదు. సాధారణంగా డబ్బింగ్ వెర్షన్లకు లైవ్ చేసేందుకు అతను ఒప్పుకోడు. కానీ రజనీకాంత్ సినిమా కావడం, యాభై కోట్ల డీలింగ్ తో తెలుగులో భారీ బిజినెస్ జరగడం లాంటి కారణాలు తనను మనసు మార్చుకునేందుకు ప్రేరేపించాయి. గతంలో దేవర కోసం నిర్మాత కళ్యాణ్ రామ్ చాలా ట్రై చేశాడు కానీ అనిరుద్ రాలేకపోయాడు. ఆ ఈవెంట్ వేరే రీజన్స్ వల్ల క్యాన్సిల్ కావడం ఇంకో కథ. అంతకు ముందు జెర్సీ, గ్యాంగ్ లీడర్, అజ్ఞాతవాసి వేటికీ కన్సర్ట్ చేయలేదు. అందుకే కూలి స్పెషల్ కానుంది. ఒక్కో పాట ఒక్కో రూపంలో అంచనాలు అంతకంతా పెంచుకుంటూ పోతున్న నేపథ్యంలో సాంగ్స్ ఊహించినట్టే చార్ట్ బస్టర్ కావడం ఫ్యాన్స్ ని ఆనందంలో ముంచెత్తుతోంది. ఇంకోవైపు కూలి మార్కెటింగ్ స్ట్రాటజీ వల్ల వార్ 2 ఇబ్బంది పడుతోంది.



## నేనింకా చిన్న పిల్లనే



ఒక్క సినిమాతోనే ఫుల్ క్రేజ్ కొట్టేసిన కాకినాడ బ్యూటీ శ్రీదేవి. కాకినాడ శ్రీదేవి అంటే ఎవరూ గుర్తుపట్టరేమో గానీ.. కోర్టు మూవీ జాబిలి అంటే మాత్రం టక్కున గుర్తుపట్టేస్తారు. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది శ్రీదేవి. కోర్టు ఈ మూవీలో తన నటనతో యూత్ ను ఆకట్టుకుంది శ్రీదేవి. దీంతో ఈ చిన్నదానికి ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ఎక్కువగా కాలేజీ లవ్ స్టోరీస్, యూత్ మూవీస్ లో ఆఫర్స్ వస్తున్నట్లు.. ఒకరిద్దరూ తెలుగు యంగ్ హీరోల నటించాలంటూ కూడా ఆఫర్స్ వచ్చాయట. కానీ తనకు ఇప్పుడే అలాంటి సినిమాల్లో నటించాలని లేదని.. యాక్టింగ్ పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాక ..చాలా రకాల పాత్రల్లో నటించాలని ఉందని చెబుతోంది. హీరోయిన్ అయ్యేందుకే ఇండస్ట్రీలోకి వచ్చానన్న శ్రీదేవి.. రీసెంట్ గా తమిళంలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ మూవీ ఈమధ్యనే ప్రారంభం అయింది. కేజేఆర్ హీరోగా.. కొత్త సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మొత్తానికి ఆచి తూచి ఆఫర్లకు ఓకే చెబుతోందన్నమాట.

## కాలు బెణికినా వదల్లేదు



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా .. లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ మూవీ 'కూలీ'. ఈ సినిమాలోని 'మోనికా' సాంగ్ ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. ఈ స్పెషల్ సాంగ్‌లో ఐటమ్ భామ పూజా హెగ్డే వేసిన స్టెప్పులు ఇండస్ట్రీని షేక్ చేస్తున్నాయి. లేటెస్ట్ గా ఈ పాటకు సంబంధించి పూజా హెగ్డే ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. "కాలు బెణికినా సరే, మోనికా పాట కోసం నా బెస్ట్ ఇచ్చా" అంటూ పూజ చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి.

"ఈ పాట కోసం నేను ఎంతో శ్రమించాను. ఎండ, వేడి, దుమ్ము ఉన్న పట్టించుకోలేదు. స్క్రీన్‌పై గ్లామర్‌గా కనిపించేందుకు చాలా కష్టపడ్డాను. మోనికా పాటను థియేటర్‌లో చూస్తే మీరు డ్యాన్స్ చేయకుండా ఉండలేరు" అంటూ ఈ సినిమాపై ఇంకా హైప్ పెంచిందీ భామ.

## చిన్న సినిమాలకు మద్దతు అవసరమే కానీ



ప్రాక్టికల్ గా చూసుకుంటే ప్రేక్షకులు ఎప్పుడూ చిన్నా పెద్దా అనే తారతమ్యం సినిమాల విషయంలో చూపించరు. కంటెంట్ నచ్చిందా టికెట్లు కొంటారు. నచ్చలేదా సాయంత్రానికే జెండా పీకేస్తారు. హీరో సత్యదేవ్ ఇవాళ జరిగిన పరదా రిలీజ్ డేట్ ఈవెంట్ లో మాట్లాడుతూ పెద్ద సినిమాలు రెండు మూడేళ్ళకు వస్తాయని, కానీ చిన్న చిత్రాలు ఇండస్ట్రీని నడిపిస్తాయని స్టేట్ మెంట్ ఇచ్చాడు. ఇది నిజమే. వారానికో మూడు నాలుగు రిలీజులు ఉండాలంటే స్టార్ హీరోల వల్ల కాదు. ఛోటా ప్రొడ్యూసర్లు, కొత్త దర్శకులు నడుం బిగించి తక్కువ ఖర్చుతో మూవీస్ తీస్తేనే సాధ్యమవుతుంది. వినడానికి బాగానే ఉంది కానీ ఇక్కడో కోణం చూడాలి. చిన్న సినిమాలు ఈ మధ్య కాలంలో క్వాలిటీ విషయంలో గాడి తప్పుతున్నాయి. కనీసం యావరేజ్ కూడా అనిపించుకోలేక చేతులు ఎత్తేస్తున్నాయి. మొన్న వచ్చిన ఓ భామ అయ్యో రామా లాంటివి ఈ సంవత్సరంలో చాలానే వచ్చాయి అలాగే కోర్ట్, మ్యాడ్ స్క్వేర్ లాంటి బ్లాక్ బస్టర్లను జనం ఆదరించిన వైనాన్ని మర్చిపోకూడదు. కాకపోతే పెద్ద సినిమాలు తీసుకొచ్చే రెవిన్యూ, వాటికున్న స్పాన్ వేరే లెవెల్. పుష్ప, దేవర, కల్కి, ఆర్ఆర్ఆర్ లాంటివి రికార్డులు బద్దలు కొట్టి వేల కోట్లు వసూలు చేశాయంటే దానికి కారణం విజువల్ గ్రాండియర్ నెస్. కళ్ళు చెదిరే ఖర్చుతో దర్శకులు ఆవిష్కరించిన సరికొత్త ప్రపంచాలు. కాబట్టి లేటవుతాయి. సత్యదేవ్ అన్నట్టు బడ్జెట్ చిత్రాలు వస్తూనే ఉండాలి. ఒకరకంగా థియేటర్ వ్యవస్థ బ్లాక్ అవ్వకుండా కాపాడేది ఇవే. కానీ నాణ్యత లేనప్పుడు ఎంత డబ్బులు పెట్టినా రిలీజ్ రోజు ఉదయానికే షోలు క్యాన్సిల్ చేసే పరిస్థితి తలెత్తవచ్చు. స్టార్ క్యాస్టింగ్ ఉన్నా లేకపోయినా కంటెంట్ తప్ప ఇంకేదీ జనాన్ని థియేటర్లకు రప్పించలేదు. పైగా అదుపు తప్పుతున్న టికెట్ రేట్లు, స్నాక్స్ ధరలు సామాన్యులను థియేటర్లకు దూరం చేస్తున్నాయి. వీటి మీద కూడా సీరియస్ గా దృష్టి పెట్టాలి. లేదంటే చేదు ఫలితాలు రిపీటవుతూనే ఉంటాయి. పదే పదే ఈ విషయం గురించే మాట్లాడుకోవాల్సి వస్తుంది.

## అక్టోబర్ నెలలో విశ్వంభర ?

ఎదురు చూసి చూసి అలసిపోయిన మెగా ఫ్యాన్స్ కి ఊరట కలిగిస్తూ విశ్వంభర విడుదలకు రంగం సిద్ధమవుతోంది. అధికారికంగా ప్రకటన రాలేదు కానీ చాలా నెలలుగా మీడియా కెమెరాకు దూరంగా ఉన్న దర్శకుడు వశిష్ట ఎట్టకేలకు బయటికి వచ్చాడు. ఇంటర్వ్యూల రూపంలో తన మనసులో మాటలు బయటపెడుతున్నాడు.



ఇంకొక్క స్పెషల్ సాంగ్ మాత్రమే బ్యాలన్స్ ఉన్న నేపథ్యంలో దాన్ని జూలై 25 నుంచి మొదలుపెట్టి గుమ్మడికాయ కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. అక్టోబర్ లో రిలీజవుతుందనే సంకేతం ఇచ్చాడు. పక్కాగా కాదు కానీ ఫైనల్ అవుట్ పుట్ సంతృప్తికరంగా వస్తే అప్పుడు లాక్ చేస్తామని అన్నాడు. సిజి వర్క్ వల్లే విశ్వంభర ఆలస్యమయ్యిందని ఒప్పుకున్న వశిష్ట బెస్ట్ క్వాలిటీ కోసం ఇంత కష్టపడ్డామని చెప్పుకొచ్చాడు. ఈ సంగతి కాసేపు పక్కనపెడితే సెప్టెంబర్ లో విశ్వంభర రావొచ్చని జరిగిన ప్రచారానికి దీంతో చెక్ పడినట్టే. ఓజి, అఖండలో ఏదో ఒకటి తప్పుకుంటే ఆ స్థానంలో మెగా మూవీ వస్తుందనే గాసిప్ గట్టిగానే తిరిగింది. అయితే అప్పటికంతా వర్క్ పూర్తయ్యేలా లేకపోవడంతో అక్టోబర్ బెస్ట్ ఆప్షన్ గా భావిస్తున్నారు కాబోలు. ఆ నెలలో ఇప్పటిదాకా అఫీషియల్ గా లాక్ చేసుకుంది సిద్ధూ జొన్నలగడ్డ తెలుసు కదా ఒకటే. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా కూడా ఆ ఆప్షన్ వైపు చూస్తోంది. కాంతార ఫస్ట్ వీక్ లోనే వచ్చేస్తుంది. ఇప్పటికి క్లారిటీ దొరికినా విశ్వంభర ఖచ్చితంగా అక్టోబర్ లోనే వస్తుందన్న గ్యారెంటీ లేదు. ఎందుకంటే ఫైనల్ కట్ అయ్యాక చిరంజీవితో పాటు టీమ్ మొత్తం సంతృప్తి చెందాలి. పైగా వసిష్ఠ చెప్పిన ప్రకారం కొత్త కొత్త లోకాలు, అల్లావుద్దీన్ తరహా పాత్రలు, విచిత్ర ప్రాణుల విన్యాసాలు ఇలా బోలెడు సరంజామా ఉంది.

## ఐదేళ్లలో ఏ మూవీ ఒప్పుకోలేదు - నిధి అగర్వాల్



హీరోయిన్లంటే ఇయర్లీ మూడు లేదా నాలుగు సినిమాలు ఈజీగా చేసేస్తారు. ఛాన్సులు వస్తే.. ఐదారు సినిమాలు కూడా చేయగలరు. కానీ ఒక హీరోయిన్ మాత్రం ఐదేళ్లలో ఒకే ఒక సినిమా చేసింది. తనెవరో కాదు.. నిధి అగర్వాల్. ఈ బ్యూటీకి చాలా చాన్స్ లే వచ్చాయి. ఈ ఐదేళ్లలో చాలా అవకాశాలే వచ్చాయి. భారీ ప్రాజెక్టులు కూడా ఆమె వద్దకు వచ్చాయి. కానీ తను చేయలేకపోయింది. ఎందుకంటే ఐదేళ్ల క్రితం నాటి సినిమా కోసం రాసుకున్న అగ్రిమెంటే కారణమట.

ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యే వరకు మరో సినిమాలో నటించకూడదని మూవీ యూనిట్ నిధితో అగ్రిమెంట్ రాసుకుంది. పెద్ద ప్రాజెక్ట కదా.. మహా అయితే ఒన్ ఇయర్ టైం పడుతుంది. అయినా పర్లేదులే మంచి గుర్తింపు వస్తుంది అనుకుని ఆమె ఓకే చేసింది. కానీ ఆ సినిమా వాయిదాల మీద వాయిదా పడుతూ చివరకు ఐదేళ్ల తర్వాత రిలీజ్ కు రెడీ అయింది. ఆ సినిమానే హరి హర వీరమల్లు. ఈ ఐదేళ్లలో మరో సినిమా చేయకుండా ఎదురుచూసింది. అయితే ఈ ఐదేళ్లలో ఆమెకు ఫైనాన్షియల్ గా ప్రాబ్లెమ్ రాకుండా.. షాప్ ఓపెనింగ్స్ కు వెళ్లిం దట. ఈ విషయాన్ని లేటెస్ట్ గా నిధినే స్వయంగా చెప్పు కొచ్చింది. ఐదేళ్లు ఆగినా ఓ మంచి సినిమాతో ఆడియన్స్ ముందుకు వస్తున్నానని.. తాను పడిన కష్టానికి తగిన గుర్తింపు వస్తుందనే ఆశతో ఉందీ అమ్మడు.

# నాచారం లో భారీ వర్షం



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం, అంబేద్కర్ స్టేట్యూ, భవాని నగర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా కాలనీలు జలమయమయ్యాయి. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ జిల్లా నాయకుడు రాగిరి మోహన్ రెడ్డి స్వయంగా వరద నీటిలో నిలబడి, ప్రవాహంలో కొట్టుకొచ్చిన చెత్తను తొలగిస్తూ, వరద ప్రవాహం సులువుగా వెళ్ళేందుకు కృషి చేశారు. అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే వరకు ఆయన నీటిలో ఉంటూ పని చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్, ప్రతాప్ రెడ్డి, రవికాంత్, దయ గౌడ్, బస్వ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి సహకరించాలని వినతి



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం డివిజన్ లో వీరసావర్కర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కి సహకరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను వీరసావర్కర్ నగర్ కాలనీ కాలనీవాసుల విజ్ఞప్తి చేశారు.మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను వారి నివాసంలో కలసి కాలనీ కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం కొరకు వినతిపత్రం అందచేశారు. స్పందించిన ఈటెల రాజేందర్ ఎంపీ ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేసే దిశగా సంభందించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. గతంలో కలసినప్పుడు షెడ్డు నిర్మాణం కోసం సహకరిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈటల రాజేందర్ గారి, సహకరించిన పోతగాని గోపాల్ గౌడ్ కు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సావర్కర్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రమేష్, శ్రవణ్ కుమార్, లక్ష్మారెడ్డి నగేష్, వీరప్రతాప్ మరియు కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు చంద్రమౌళి, గోపి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ఎంపీకి ఆహ్వానం



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం పోచమ్మ దేవస్థానంలో జరుగనున్న బోనాల జాతరకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆహ్వానిస్తూ ఆహ్వానం పత్రిక ను ఆలయ కమిటీ సభ్యులు నవీన్ గౌడ్ అందించారు. అదేవిదంగా నాచారం లో జరుగనున్న బోనాల జాతర లో పాల్గొనాలని నాచారం ప్రజల తరపున ఈటెల రాజేందర్ ను మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, నవీన్ గౌడ్, గంధమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు

## మృతుని చిత్రపటానికి మనోహర్ రెడ్డి నివాళులు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని జాత్రా గ్రౌండ్ ఏరియాకు చెందిన "ముక్తికాంత చంద్రశేఖర్" (38) ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట నాయకులు అశోక్,నాగేష్,నాగరాజు,దేవరాజు, శీలం విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**- 3 నెలల వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలల నుండి రావాల్సిన జీతాలు,వారు పెట్టిన పెట్టుబడి బిల్లులు ఇవ్వలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మిడ్ డే మిల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ ప్రతినెల బిల్లులు ఇవ్వకుండా పిల్లలకు అన్నం ఎలా పెడతారు? గుడ్లు ఎలా ఇస్తారు? మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి ఈ పథకాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వారికి రావాల్సిన3 నెలల జీతం 3 నెలలు బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టో లోచెప్పిన రూ. 18 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం పెంచలేదని ,వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. భో జనకార్మికులకు వంట చేయడానికి గిన్నెలు, వంట గది ఏర్పాటు చేయాలని, ఉచితంగానే గ్యాస్ సరఫరా చేయాలని , ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ .శ్రీనివాస్, మధ్యాహ్నం భోజనం యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ విజయలక్ష్మి తో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## పని చేద్దాం బిజెపి ప్రభుత్వం తెద్దాం

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ బలోపేతం చేసి బిజెపి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు అన్నారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ జిల్లాకు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో అల్పాహారం కొరకు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ లో ఆగారు. కండ్లకోయలోని ఓ హొటల్లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలో బిజెపి సత్తా చాటాలని సూచించారు. అన్ని కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఎన్నిక అయితే రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుకు అంకురార్పణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ముఖ్యంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సముద్రాల హంసరాణి కృష్ణ గౌడ్,దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జెల్లి శైలజ హరినాథ్,గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు కావేరి శ్రీధర్,సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి,అమరం మోహన్ రెడ్డి,గౌరారం జగన్ గౌడ్,పాతూరి ప్రభాకర్ రెడ్డి,,అర్జున్ బాబు, బి మల్లేష్ వెంకటేష్ బాలకృష్ణ రవి లవంగ శ్రీకాంత్,మహేష్,హరిబాబు రెడ్డి,వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాకేత్ ప్రణామమ్ సొసైటీ ఎన్నికలు వాయిదా



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ఈ నెల 27 న జరగాల్సిన అసోసియేషన్ డైరెక్టర్స్ ఎన్నికలు వాయిదా పడ్డాయని సాకేత్ ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరంగారావు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. మూడు బ్లాక్ లలో సుమారుగా 350 ఫ్లాట్స్ అమ్మకాలు జరిగాయని , ఇప్పటివరకు 200 మాత్రమే ఓటర్లుగా నమోదయ్యారని , అందరూ ఓటర్లుగా నమోదు జరిగిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని అభ్యర్థించగా జిల్లా అధికారి ఆమోదించి ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. ఈ నెల 30 వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఇచ్చారన్నారు. తిరిగి ఎన్నికలు జరిగే తేదీని ప్రకటించాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కె.బి.ఎస్. ప్రసాద్ , పూర్ణచంద్ర శాస్త్రి, సురేఖ, సూర్యనారాయణ రాజు, వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయ మిత్ర కమ్యూనిటీ పోలీస్ సింగ్ ప్రోగ్రాం



వాజేడు (ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల యువత మత్తు పదార్థాలను వినియోగించ రాదు అని తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను ట్రిపుల్ రైడ్ (ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు)ప్రయాణించరాదు అలాగే వాహనాలకు సంబందించిన పేపర్స్ (ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు వాహన లైసెన్స్ )తప్పని సరిగా కలిగి ఉండవలెను అలాగే అమ్మాయిల జోలికి వెళ్ళరాదు పోక్స్ ఆక్ట్ పైన అవగాహనా కలిగి ఉండాలని పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ యువతకు దిశ నిర్దేశం చేయడం జరిగింది

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అపారమైంది

**- గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల సమాచారం అందించాలి**

**- జిల్లా ఎస్పీ : మహేష్ బి.గితే**

**- కిష్టంపేటలో సీసీ కెమెరాలు ప్రారంభం**





**చందుర్తి,(ప్రశ్న న్యూస్)** గ్రామాల్లో భద్రతను బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాలు కీలకంగా మారాయని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్టంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 9 సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే గుర్తించొచ్చు. ఇది నేరాల నియంత్రణకు, కేసుల ఛేదనకు ఎంతో ఉపయోగపడుతోంది. ఇటీవల జరిగిన అనేక కేసుల ఛేదనలో సీసీ ఫుటేజీ ప్రధాన ఆధారంగా ఉపయోగపడింది," అని తెలిపారు.

### ప్రజలు ముందుకు రావాలి

స్వీయ భద్రత కోసం ప్రతీ గ్రామవాసి ముందుకు రావాలన్నారు. "సీసీ కెమెరాలు 24 గంటలూ గ్రామ రక్షణలో కీలకంగా నిలుస్తాయి. నేరాలు నిరోధించడమే కాకుండా, నిందితులను పట్టుకోవడానికి స్పష్టమైన ఆధారాలుగా ఉంటాయి. అందుకే సీసీ కెమెరాల ఏర్పాటులో గ్రామస్తుల భాగస్వామ్యం అవసరం," అని సూచించారు.

### అనుమానితుల సమాచారం ఇవ్వాలి

గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై పోలీసులకు సమాచారమివ్వాలని, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూస్తేనే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్ భద్రత నియమాలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమేష్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ తండ్రిని పరామర్శించిన మంత్రి సీతక్క



ములుగు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ తండ్రి చక్రధర్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా హన్మకొండలోని వారి నివాసంలో వారి తండ్రి ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పరామర్శించి తొందరగా కోలుకోవాలని,ధైర్యంగా ఉండాలని సూచించారు.మంత్రి సీతక్క తో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ తదితరులు మనోజ్ పాల్గొన్నారు.

## వరద నీటి ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాల వల్ల మల్కాజ్గిరి లో పలు చోట్ల వర్షపు నీరు నిలవడం తో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆయా ప్రాంతాలల్లో పర్యటించారు.మాన్ సూన్ ఎమర్జెన్సీ టీంలను హైడ్రా వారికీ బదిలీ చెయ్యడం తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిఏ గంగాధర్ కు ఫోన్ చేసి వెంటనే రెస్క్యూ టీం లను పంపించాలని కోరారు.దాంతో ఎస్ ఎఫ్ ఓ చంద్రశేఖర్ తదితరులు మల్కాజ్గిరి చేరుకొని నీటిని తొలగించారు.మల్కాజిగిరి డివిజన్ కు అదనపు టీం లను కేటాయించాలని కోరారు.అదే విధంగా సర్దార్ పటేల్ నగర్ లో వేసిన నూతనపైప్ లైన్ విజయవంతంగా వరద నీరు తరలించడం తో మిగతా సందులలో కూడా ఈ పనులు చెప్పటాలని ఏఈ నవీన్ కు శ్రవణ్ సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఈ నవీన్, రమేష్, హైడ్రా సి ఐ చంద్రశేఖర్ పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మాఫియా



## డ్రగ్స్ నియంత్రణలో చిత్తశుద్దేది

- అధికారుల అలసత్వంతో పేట్రేగిపోతున్న డ్రగ్స్ మాఫియా
- యువతపై నిరంతరం తల్లితండ్రుల పర్యవేక్షణ ఉండాలి
- అటవీప్రాంతంలో సాగుపై నిరంతర పర్యవేక్షణ అవసరం
- జిల్లా సరిహద్దుల్లో తనిఖీలను ముమ్మురం చేయాలి
- యువత డ్రగ్స్ కు బానిసలుగా మారడంతో ప్రశ్నార్థకమవుచున్న దేశ భవిష్యత్తు
- డ్రగ్స్ వాడకంతో సంక్రమించే అనర్థాలపై భారీ ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మనుషులను మత్తుకు బానిసలుగా మార్చే మాదకద్రవ్యాలతో దేశం చిత్తవుతోంది. దేశంలో యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న డ్రగ్ మాఫియా కార్యకలాపాలు దేశ అంతర్గత భద్రతకే ముప్పుగా పరిణమించింది. మారుచున్న కాలానికి అనుగుణంగా విస్తరిస్తున్న పార్టీ కల్చర్?తో యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాకు అడ్డుకట్ట వేయలేని స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం చేస్తు, మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలనే ప్రభుత్వ హామీలు కేవలం ప్రకటనలకే పరిమితవుతున్నాయి.మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మాదక ద్రవ్యాల సరఫర చేసే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినను మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం మరింత ఉధృతమవుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటి యువతే రేపటి భావిభారత పౌరులని, ఎంతో భవిష్యతు ఉన్న యువత డ్రగ్స్‌కు ఆకర్షితులవడంతో దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. మాధకద్రవ్యాలతో సంక్రమించే అనర్థాలను గుర్తించి డ్రగ్స్‌వల్ల కలిగే విపరీత దుష్పరిణామాలపై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా యువత డ్రగ్స్‌తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచన విధానం, ఆలోచనా శక్తిని కోల్పోతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులవకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాల్సిన భాధ్యత తల్లి తండ్రులపై ఉందని, మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు చేయకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించడమే కాక మారుమూల గ్రామాల సరిహద్దులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కడైన గంజాయి సాగు దృష్టికి వస్తే వెంటనే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఆలాగే అటవీశాఖాధికారులు వారి పరిధిలోని అటవీ భూముల్లో రైతులు చేసే సాగును ఎల్లవేళల పర్యవేక్షిస్తు గంజాయి సాగుపై కన్నేసి ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. ఇక జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణాపై పకడ్బందిగా నిఘా ఏర్పాటు చేసి డ్రగ్స్ రవాణను అరికట్టేందుకు ప్రజలు తమ సహకారం అందించాల్సిఉంది ఇక హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగం జరుగుచున్న నేపధ్యంలో విద్యార్థుల అలవాట్లపై దృష్టి సారించి మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహణ కల్పించాల్సిఉంది. మాదక ద్రవ్యాల నియంత్రణ లక్ష్యం దిశగా అడుగులు వేస్తు వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాల్సి ఉంది. భవిష్యత్తులో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు అతిపెద్ద సవాలుగా మారనున్నాయని, వీటిని నియంత్రించేందుకు ప్రజలు సహకారం ఎంతో అవసరం ఉంది. నేటి తరం యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచి తప్పుడు దారుల్లో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

### మాదకద్రవ్యాల మత్తులో యువత

మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పి విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను లక్ష్యంగా చేసుకున్న గంజాయి మాఫియా, వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా విస్తరిస్తుంది. మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధులు, టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులకు గురై జీవితాలను ప్రమాధంలోకి నెట్టుకుంటున్నారు. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించే వారు కొందరుంటే, మరికొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారు.

### డ్రగ్స్ తో అనర్థాలు

డ్రగ్స్‌కి అలవాటుపడ్డ వారు సామాజిక సంబంధాలను కోల్పోయి సన్నిహితులకు దూరమవుచున్నారు. ప్రతి క్షణం కోపంగా ఉంటు తరచు ఉద్రేకానికి గురవుతు వారిలో వారే మాట్లాడుకుంటారని వైద్యనిపుణులు తెలిపారు.

ముఖ్యంగా డ్రగ్స్‌లో ముక్కు ద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకునేవి, పొగపీల్చేవిగా పలు రకాలు ఉంటాయని, మొదట్లో ఈ మత్తుకు అలవాటు పడి వ్యసనంగా మార్చుకొని అక్కడితో ఆగకుండా పక్కవారిని ఈ మత్తు అలవాటు పడేలా చేసి క్రమంగా వారిని బానిసలుగా చేస్తారని సమాచారం.

### డ్రగ్స్ ను అరికట్టేందుకు సహకరించండి

దేశ భవిష్యత్తును దెబ్బతీసే మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని, మాదక ద్రవ్యాలు, వాడిన, వినియోగించిన, కలిగిఉన్న కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ బలంగా వినిపిస్తుంది. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారి బంగారు భవిష్యత్, కుటుంబ జీవితాలు ప్రశ్నార్థకంగా మారుచున్నాయని, వెంటనే ప్రభుత్వం దృష్టి సారించి గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను పూర్తి స్థాయిలో నిషేధించి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రజలు కోరుచున్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో క్వాలిటీ భోజనం కరువు

## స్వయంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనే నాణ్యతకు తిలోదకాలు

- ఉడకని అన్నం, ఉప్పుకూరలు తినేది ఎట్లా
- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల కంటే 5 రూపాయల భోజనమే బెస్ట్
- ప్రైవేటు హొటల్స్ కంటే అధిక రేట్లు ఎవరికి ఉపయోగం
- ధరలు ఎక్కువ, నాణ్యత తక్కువ ప్రజల జేబులకు చిల్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని మహిళల అభివృద్ధికి కంకణం కట్టుకుంది వాళ్ళని ఏదోరకంగా లక్షాధికారులు చేయాలనే సంకల్పంతో కొత్త కొత్త ఆలోచనలు చేస్తోంది కొత్త కొత్త పథకాలు ప్రవేశపెడుతోంది. దానికి తోడు గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిరా మహిళా శక్తి పేరుతో క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారు. ఇక్కడ వరకు ఆలోచన బాగున్న క్యాంటీన్ నిర్వహకులు మాత్రం ముఖ్యమంత్రి ఆశయాలను మంట కలుపుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 5 రూపాయల భోజనం కంటే అద్వాన్నంగా ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లలో భోజనం ఉందని మరి అలాంటి భోజనానికి కూడా 100 రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉడకని అన్నం, అధిక ఉప్పుతో కూరలు, లేదా కారం తో కూరలు, రుచి లేని సాంబార్ ఎలా తినాలంటూ కొంతమంది ప్రైవేటు హొటలను వెతుక్కుంటున్నారు. అన్నం ఉడకకుంటే తినలేం తిన్న షుగర్ వస్తుంది దానికి తోడు బీపీలు షుగర్లతో నగరవాసులు చాలామంది ఉన్నారు అధిక ఉప్పు వేసి వాళ్ళ ఆరోగ్యంతో ఇందిరా మహిళ క్యాంటీన్ నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు. ఇలా నాణ్యతలేని నాసిరకం భోజనాలు పెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడడం తో పాటు జేబులు గుల్ల అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకంటే తక్కువ ధరకే ఫుట్ పాత్ లపై పెడుతున్న ప్రైవేటు భోజనాలు బ్రహ్మాండంగా ఉంటాయని పేరుకు ఫుట్ పాత్ పైన అయిన కొంతమంది నాణ్యతను పాటిస్తారని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ క్యాంటీన్లలో నాణ్యత అస్సలు పాటించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన మహిళా క్యాంటీన్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొద్ది నెలలకే క్యాంటీన్ లో పూర్తి నాణ్యత లోపించిన భోజనం పెడుతున్నారని పలువురు వాపోతున్నారు. జిహెచ్ఎంసి అన్ని విభాగాలకు సంబంధించిన పనుల నిమిత్తం కొరకు కార్యాలయానికి ప్రజలు ఆఫీసులకు వస్తుంటారు.వాళ్ల, వల్ల పనుల ముగించుకొని క్యాంటీన్ కి వెళ్లి భోజనం చేస్తుంటే నాణ్యత లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుందని ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న పాత క్యాంటీన్ భోజనం అత్యంత అధ్వానంగా ఉంటుందని దానికి తగ్గట్లుగానే ఇందిరా మహిళ క్యాంటీన్ భోజనం ఉన్నదని అద్వాన్న భోజనం పెట్టడానికి ఈ రెండు క్యాంటీన్లు పోటీపడుతున్నట్లు మారింది పరిస్థితి అన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలన్న ఆలోచన క్యాంటీన్ నిర్వహకులకు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ క్యాంటీన్ నిర్వహణ కోసం నాణ్యమైన నిర్వాహకులు రాకోకపోగా రెకమండేషన్ తో వచ్చిన వాళ్లకు ఇవ్వడం వల్ల ఇలా అద్వాన్న టిఫిన్లు, భోజనం ఉంటుందని ఒక్కసారి కమిషనర్, మేయర్, డిప్యూటీ మేయర్ ఉన్నత అధికారులు సడన్ గా వచ్చి ఇక్కడ భోజనం చేస్తే వాళ్ళ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో వాళ్లే గమనించుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అంతేకాకుండా అన్ని రంగాలలో ముందుండాలని ప్రభుత్వ లక్ష్యము దానిలో భాగంగానే మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో నాణ్యమైన భోజనం, టిఫిన్ లు ఇవ్వాలని తెరమీదకి తీసుకువచ్చారు. అందులో భాగంగా ప్రారంభ దశలో




అన్ని రకాల వంటకాలు రుచికరంగా ఉండేవని కానీ రాను రాను రాజు గుర్రం గాడిద అయిందన్న చందసంగ పరిస్థితి అధ్వానంగా మారిందని ప్రజలు అంటున్నారు. కానీ ఇప్పుడు అలాంటి క్వాలిటీ పరమైన భోజనము మూడు, నాలుగు రకాలలో కర్రీస్ నాణ్యత లోపం, అధికంగా ఉప్పు వేయడం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని, అన్నం అసలు ఉడకడం లేదని బియ్యం నానబెట్టుకొని తిన్నట్లుగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో స్వయంగా కమిషనర్, మేయర్ ఉండే చోట ఇలా అద్వాన్నంగా ఉంటే మిగతా జోనల్ లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంత పెద్ద జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో క్యాంటీన్ కు స్థలం లేక ఇరుకున ఉందని, దారిలో టేబుల్స్ వేసుకొని కూర్చునే పరిస్థితి ఏర్పడింది, దానికి తోడు నాణ్యతలేని భోజనాలు ఇలా ఉంది జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని పరిస్థితి. కానీ ఇప్పటికైనా నగర మేయర్, కమిషనర్ ఈ క్యాంటీన్ మీద దృష్టి సారించి జిహెచ్ఎంసికి వివిధ రకాల పనులతో వచ్చిన వారికి నాణ్యత భోజనం అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమల పెంట పేర్లు మార్పు

### - తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాగర్‌కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో చారిత్రక నేపథ్యం గల గ్రామాల పేర్ల మార్పుకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా శ్రీకారం చుట్టింది. గతంలో బ్రహ్మగిరి, కృష్ణగిరిగా శ్రీశైలం చరిత్రలో ఉన్నప్పటికీ.. 1963లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అవి దోమలపెంట, ఈగలపెంట గ్రామాలుగా పిలువబడ్డాయి. ఇప్పుడు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం దోమలపెంటను బ్రహ్మగిరిగా, ఈగలపెంటను కృష్ణగిరిగా ప్రభుత్వం అధికారికంగా మార్పు చేసిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. దోమలపెంట (నూతన బ్రహ్మగిరి)లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ దోమలపెంట, ఈగలపెంట గ్రామాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల బోర్డులపై పేర్లను మార్పు చేయాలని ఇప్పటికే కలెక్టర్ నుంచి ఆదేశాలు వెళ్లాయని తాను కూడా అన్ని శాఖల అధికారులకు ఆదేశించానని పేర్కొన్నారు.

## మామిడి రైతులకు చంద్రబాబు తీపి కబురు

### - ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** చిత్తూరు జిల్లా మామిడి రైతులకు శుభవార్త! ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతుల కోసం రూ. 260 కోట్ల నిధులను విడుదల చేసింది. మార్కెటింగ్ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించనుంది. ఈ నిధులను తోతాపురి మామిడి కొనుగోలు కోసం వినియోగిస్తారు.

రోజుకు రూ.4 సబ్సిడీతో 6.5 లక్షల టన్నుల మామిడిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సబ్సిడీ మొత్తం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. రైతులు తమ ఖాతాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరుతోంది. ఈ రూ.260 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) విధానం కింద పూర్తి సహాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ చేసిన విజ్ఞప్తి మేరకు, కొనుగోళ్లు ఆగస్టు వరకు కొనసాగనున్నాయి. ప్రాసెసర్లు మామిడికి కిలోకు రూ.8 నుంచి రూ.12 చొప్పున మద్దతు ధర ఇవ్వాలని కూడా ప్రభుత్వం కోరింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

### మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు
- కొత్తగూడెం నియోజకవర్గంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588